పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

## రైతన్నల సంక్షేమానికే అన్నదాత సుఖీభవ మంత్రి పార్థసారథి



ముసునూరు, మార్చి 13 ప్రభాతవార్త: ముసునూరు మండలం చెక్కపల్లి గ్రామంలో శుక్రవారం అన్నదాత సుఖీభవ -పి, యం, కిసాన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వేట్రీసెల్వితో పాల్గొన్న రాష్ట్ర గృహ నిర్మాణ ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతన్నల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాల అమలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉన్నప్పటికీ రైతులకు మాత్రం ఇబ్బంది కలగకూడదని ఆలోచనతో ఈ పథకాన్ని ఆలస్యం చేయకుండా రైతులకు మేలు చేసిన ఘనత సీఎం చంద్రబాబు కి దక్కుతుందన్నారు. రైతుల కోసం అనేక సబ్సిడీ ఇవ్వడ0 జరుగుతుందన్నారు.

# పశ్చిమగోదావరి జిల్లాలోని

# 1,03,761 మంది రైతులకు అన్నదాత సుఖీభవ

- రూ.58.79 కోట్లు రైతుల ఖాతాలలో జమ.
- ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అనేక కార్యక్రమాలను అమలు చేస్తుంది
- జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



మార్చి 13, (పశ్చిమ గోదావరి జిల్లా బ్యూరో) : అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం కింద మూడో విడత సొమ్మును రైతుల ఖాతాలలో జమ చేశారని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. ఈ ఏడాది మూడవ విడతగా ఒక్కో రైతు ఖాతాకు రాష్ట్ర ప్రభుత్వం రూ.4 వేలు, కేంద్ర ప్రభుత్వం రూ.2 వేలు మొత్తం రూ.6వేల రూపాయలు ఖాతాలకు జమ చేశామన్నారు. శుక్రవారం వెంకట రామన్నగూడెం ఉద్యానవన విశ్వవిద్యాలయంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో అన్నదాత సుఖీభవ - పి.యం కిసాన్ పథకం కింద రైతుల ఖాతాలలో మూడవ విడత నగదు జమ కార్యక్రమంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, తాడేపల్లిగూడెం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ సంయుక్తంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలోని 1,03,761 మంది రైతులకు మూడవ విడతగా రాష్ట్ర ప్రభుత్వం రూ.41.50 కోట్లు, కేంద్ర ప్రభుత్వం తరపున రూ.17.29 కోట్లు మొత్తం రూ.58.79 కోట్లు రైతుల ఖాతాలకు జమచేశారని తెలిపారు. జిల్లాలోని భూ యజమానులు, కౌలు రైతుల సంక్షేమ కోసం ఈ పథకం అమలు చేస్తున్నామన్నారు. వ్యవసాయంలో ఇన్పుట్ సబ్సిడీ తగ్గించేందుకు డ్రోన్ల వినియోగాన్ని పెంచామన్నారు. దీనికి సబ్సిడీపై ఇప్పటికే 45 డ్రోన్లన జిల్లాలో అందజేయడం జరిగింది తెలిపారు. అలాగే రైతులకు సబ్సిడీపై అనేక వ్యవసాయ పరికరాలు పంపిణీ చేశామన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి శాసనసభ్యులు నిరంతరాయంగా సమీక్షించుకుంటూ అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్తున్నారని ఇందుకు శాసనసభ్యులను అభినందిస్తున్నట్లు తెలిపారు. ఎవరికైనా నగదు ఖాతాలో జమ కాకపోతే సంబంధిత వ్యవసాయ అధికారిని సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా తాడేపల్లిగూడెం శాసనసభ్యుడు బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా రైతులను ఆదుకుంటామనే మాటను నిలబెట్టుకుంటున్నాయని తెలిపారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు సమిష్టిగా కృషి చేస్తేనే అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లగలమని, మన జిల్లా కలెక్టర్ తమ వంతు సహకారంగా నియోజకవర్గానికి ఎంతో కృషి చేస్తున్నారని సభ ముఖంగా అభినందించారు. నియోజకవర్గంలోని మామిడి, ఉల్లి, కోకో రైతులను ప్రభుత్వం ఆదుకోవడం జరిగిందన్నారు. జిల్లాలో ఎరువులు కొలతలు లేకుండా ఎప్పటికప్పుడు జిల్లా యంత్రాగం చేపట్టిన చర్యలు కారణంగా ప్రతి ఒక్క రైతు సంతోషంగా ఉన్నారన్నారు. ధాన్యం కొనుగోళ్లు నిర్వహించిన 24 నుండి 48 గంటల లోపే రైతులకు ఘాతాల్లో నగదు జమ జరగటం అందరికీ తెలిసిందే అన్నారు. రవాణా చార్జీలు జమ కావడంపై రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయడం జరిగిందని, ఆ మొత్తం కూడా జమ అయ్యేలా చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా. కె. ధనుంజయ రావు, తాడేపల్లిగూడెం ఆర్డీవో ప్రవీణ్ కుమార్, హార్టికల్చర్ యూనివర్సిటీ డైరెక్టర్ ఆఫ్ ఎక్స్టెన్షన్ డా. చ.రూత్, ఆంధ్రప్రదేశ్ భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వరాల మల్లికార్జున్, టైలర్స్ డెవలప్మెంట్ కో-ఆపరేటివ్ ఫెడరేషన్ చైర్మన్ ఆకాసపుస్వామి, తాడేపల్లిగూడెం ఎ.ఎమ్.సి చైర్మన్ మంగ రమేష్, హార్టికల్చర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా.కె.మాధవి, తాడేపల్లిగూడెం బిజెపి అసెంబ్లీ కన్వీనర్ ఈతకోట భీమ శంకర్, వ్యవసాయ శాఖ డి.డి లలిత సుధ, ఏ.డి ఆర్.గంగాధర్ రావు, తాడేపల్లిగూడెం నియోజకవర్గం ప్రత్యేక అధికారి జీవికే మల్లికార్జున రావు, కొవ్వూరు అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డా.వెంకటస్వామి, తాడేపల్లిగూడెం జడ్పిటిసి ముత్యాల ఆంజనేయులు, ఎంపీపీ పి.శేషులత, పెంటపాడు జడ్పిటిసి యు.వరలక్ష్మి , ఎంపీపీ కె.వెంకటలక్ష్మి, వెంకటరామన్నగూడెం గ్రామ సర్పంచ్ పి.నాగ అంజుష,వెంకటరామన్నగూడెం ఎంపీటీసీ సిహెచ్.సత్యనారాయణ, తాడేపల్లిగూడెం మాజీ ఏఎంసి చైర్మెన్ పాతూరి రామప్రసాద్ చౌదరి, తహసిల్దారులు సునీల్ కుమార్, రాజరాజేశ్వరి, రైతులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమం, అభివృద్ధి ఏకకాలంలో అమలు

### రేలంగిలో ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ



తణుకు, మార్చి 13 ( ప్రభాత వార్త) : కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమాన్ని ఏకకాలంలో అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, దేశంలో ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం ఇరగవరం మండలం రేలంగి గ్రామంలో శుక్రవారం ప్రారంభించిన ఎమ్మెల్యే మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా రైతులకు ఇచ్చిన అన్నదాత సుఖీభవ పథకంలో మూడో విడత రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు గుర్తు చేశారు. ఇప్పటికే రెండు విడతల్లో అన్నదాత సుఖీభవ పథకంలో రూ. 14 వేలు జమ కాగా ప్రస్తుతం మూడో విడత రూ. 6 వేలు జమ చేయడం జరుగుతోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 48 లక్షల మందికి ఈ పథకాన్ని అమలు చేస్తోందని చెప్పారు. జిల్లాలో సైతం లక్షల మంది రైతులకు రూ. 58.79 కోట్లు మేర లబ్ధి చూకూరుతోందన్నారు. తణుకు నియోజకవర్గంలో సైతం దాదాపు 16 వేల మంది రైతులకు రూ. 9.61 కోట్లు వారి ఖాతాల్లో జమ చేయడం జరుగుతోందన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోందని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో దుర్మార్గమైన పాలనలో రాష్ట్రాన్ని అన్ని విధాలుగా భ్రష్టు పట్టించారని గుర్తు చేశారు. తిరిగి రాష్ట్రాన్ని పునర్మించే క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నేతృత్వంలో రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేటి నుండి వీరేశ్వర స్వామి కళ్యాణోత్సవాలు

అత్తిలి/ పెంటపాడు, మార్చి 13( ప్రభాత వార్త) పెంటపాడు మండలం మీనవిల్లూరు గ్రామంలో గల భద్రకాళీ సమేత వీరేశ్వర స్వామి వారి కల్యాణోత్సవాలు శనివారం నుండి ప్రారంభం కానున్నాయి. స్వామివారు, అమ్మవారు ఒకే పానపట్టంపై ఉన్న ఆలయంగా ఈ ఆలయం గుర్తింపు పొందింది. చోళ రాజుల కాలం నుంచి ఉన్న ఈ ఆలయం ను రాజరాజ నరేంద్రుని తల్లి కుందాదేవి దర్శించుకుని అమ్మవారికి ముత్యాల హారాన్ని సమర్పించారని చెబుతారు. మహమ్మదీయుల దండయాత్రలో ఆలయాన్ని విచ్చిన్నం చేయగా ముత్యాల హారం తెగి పడిన ప్రదేశాన్ని ముత్యాల కుంట గాను, మహమ్మదీయులు దండయాత్ర గా వచ్చినదారిని దండుదారిగాను, గ్రామస్తులు దండయాత్ర చేసిన వారిపై ప్రతిఘటించగా ఆరు తలలు తెగిన ప్రదేశం ను ఆరు తలల కోడుగా పిలుస్తారు. ముష్కరుల దాడిలో ధ్వంసమైన అమ్మవారి విగ్రహం ఇప్పటికీ ఆలయ ప్రాంగణంలో ఉంది. శనివారం రాత్రి స్వామి వారి కళ్యాణం శైవాగమన రీతిలో జరుగుతుందని అనువంశిక ధర్మకర్త పెమ్మరాజు సూర్య నరేంద్ర తెలిపారు. ప్రముఖ వ్యాఖ్యాత నూరి నారాయణమూర్తి వ్యాఖ్యాతగా



వ్యవహరిస్తారని తెలిపారు. 15న స్వామి వారు, అమ్మవార్ల ఊరేగింపుత్సవం జరుగుతుందని తెలిపారు. 16,17 తేదీలలో సప్పా భారతి భాగవతారిణి చే హరికథ కాలక్షేపం జరుగుతుందన్నారు. 18న త్రిశూల స్నానం,పుష్పయాగోత్సవం జరుగుతుందన్నారు. 19 ఉగాది సందర్భంగా గ్రామ పురోహితుడు వేలూరి సుబ్రహ్మణ్యం చే పంచాంగ శ్రవణం కార్యక్రమం జరుగుతుందన్నారు. భక్తులు ఈ కార్యక్రమాలలో పాల్గొనాలని సూర్య నరేంద్ర, పెమ్మరాజు శ్రీనివాస్ కోరారు.

## తెలుగులో తొలి కావ్యం రచించిన రచయిత్రి మొల్ల మాంబ

### - ఏలూరు జిల్లా జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ



ఏలూరు, మార్చి 13 ( ప్రభాత వార్త). కవయిత్రి మొల్ల మాంబ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని నేటి యువత విద్యార్థులు స్ఫూర్తి పొందాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డా. ఎంజే. అభిషేక్ గౌడ అన్నారు. శుక్రవారం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక స్థానిక కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశ మందిరంలో కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కవయిత్రి మొల్లమాంబ చిత్రపటానికి జేసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మొల్లమాంబ జయంతిని అధికారంగా నిర్వహించేందుకు ఆదేశాలు జారీ చేసిందన్నారు. రామాయణాన్ని సరళమైన భాషలో అందరికీ అర్థమయ్యేలా తక్కువ వ్యవధిలో రచించిన గొప్ప కవయిత్రి అని కొనియాడారు. ఆనాటి పరిస్థితులను ఎదుర్కొని సాహసోపేతంగా రామాయణం రచించారన్నారు. మారుమూల ప్రాంతం నుండి నుండి వచ్చిన కవయిత్రి అని ఆమె పేరుతో ప్రభుత్వం పోస్టల్ స్టాంప్ కూడా విడుదల చేసిందన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి ఆర్.వి.నాగరాణి, బి.సి. కార్పోరేషన్ ఈడి ఎన్. పుష్పలత, సెట్ వెల్ సీఈఓ ప్రభాకరరావు, సమగ్ర శిక్షా ఏపిడి పంకజ్ కుమార్,ఎంఐపి పీడీ రామ్మోహన్, కలెక్టరేట్ ఏఓ నాంచారయ్య, కలెక్టరేట్ సూపెరింటెండెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## రేపు శ్రీ పోలేరమ్మ తల్లి అన్న సమారాధన



పెనుమంట్ర, మార్చి 13, (ప్రభాతవార్త) : మండలంలోని మార్టేరు గ్రామ దేవత శ్రీ పోలేరమ్మ తల్లి అన్న సమారాధన ఈనెల 15వ తేదీ ఆదివారం ఉదయం పది గంటల నుండి జరుగునని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యుల్లో ఒకరైన కోనాల కామేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఈ అన్న సమారాధన గతంలో ఎప్పుడూ లేదని, మార్టేరు గ్రామంలో మొట్ట మొదటి సారిగా పోలేరమ్మ అఖండ అన్న సమారాధన నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే ఈ ఆదివారం అమ్మవారి ప్రసాదం చికెన్ కర్రీ మరియు అనేక రకాల కూరలతో పెడుతున్నామని తెలిపారు. ఈ అన్న సమారాధన కు విరాళాలు ఇచ్చు భక్తులు కమిటీ సభ్యులను సంప్రదించవలసిందిగా కోరారు. కమిటీ సభ్యులు సెల్ నెంబర్ లు 96664 46888,94911 39999 సంప్రదించగలరు. ఈ అన్న సమారాధన కు గ్రామ ప్రజలందరూ సకుటుంబ సమేతంగా విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

## డ్రగ్స్ రహితప్రచార భేరి బ్రోచర్‌ను ఆవిష్కరించిన డిఎస్పీ రఘువీర్ విష్ణు



భీమవరం మర్చి 13 ప్రభాతవార్త డ్రగ్స్ రహిత సమాజం మనందరి బాధ్యత అని, ప్రస్తుతం యువత డ్రగ్స్ పట్ల మక్కువ చూపుతూ జీవితం నాశనం చేసుకుంటున్నారని డిఎస్పీ రఘువీర్ విష్ణు అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక, సహాయ సొసైటీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శుకవారం భీమవరం డిఎస్పీ కార్యాలయంలో డ్రగ్స్ రహిత సమాజ ప్రచార భేరి బ్రోచర్ ను డిఎస్పీ రఘువీర్ విష్ణు ఆవిష్కరించి మాట్లాడారు. నేటి యువత, ముఖ్యంగా విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. డ్రగ్స్ అక్రమ రవాణా, విక్రయం లేదా వినియోగం చేస్తూ కనిపించినట్లయితే 1908 టోల్ ఫ్రీ నెంబర్ లేదా డయల్ 100 కు వెంటనే సమాచారం అందించాలని కోరారు. విద్యార్థి దశ మీ జీవితానికి అత్యంత కీలకమైన పునాది అని, ఈ సమయంలో ఆకర్షణలకులోనై మత్తు పదార్థాల బారిన పడితే మీ భవిష్యత్తు అంధకారమవుతుందని అన్నారు. ఇది మీ ఆరోగ్యాన్ని మాత్రమే కాదు, మీ కుటుంబాన్ని, మీ కలలను కూడా నాశనం చేస్తుందన్నారు. కార్యక్రమ కన్వీనర్ చెరుకువాడ రంగసాయి, సహాయ సొసైటీ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు జెవెళ్ల సత్య సుధామి మాట్లాడుతూ భవిష్యత్తు తారల కోసం డ్రగ్స్ రహిత సమాజం నిర్మించడమే అందరి లక్ష్యమని, మత్తు పదార్థాలకు నేటి యువత దూరంగా ఉండాలన్నారు. పట్టణంలో ఆయా కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సులు ర్యాలీలు చేపడతామన్నారు. కార్యక్రమంలో సిఐ కాళీ చరణ్, అరసవల్లి సుబహ్మణ్యం, మైలబత్తుల ఐజాక్ బాబు, మల్లువలస రాము, ఎండి సరోజినీ తదితరులు పాల్గొన్నారు .

## వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వీకేఎస్పీ చెక్ అందజేత

వేలేరుపాడు, మార్చి 13 ( ప్రభాత వార్త ) : ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలానికి చెందిన కొల్లూరి సత్య సుందరి ఇటీవల కాలంలో మరణించడం జరిగింది. వికేఎస్పీ పథకంలో జాయిన్ అయినందున వారికి వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సంస్థ 3లక్షల 3వేల 3వందల రూపాయల మొదటి చెక్కును వారి భర్త కొల్లూరు వెంకటేశ్వరరావుకి శుక్రవారం అందజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో వి 213 జిల్లా గవర్నర్ బొమ్మ కామరాజు , సెక్రెటరీ వివిఎస్ఎన్ స్వామి , ట్రెజరర్ ఉప్పల మణికంఠ సతీష్, ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ సమయమంతుల లక్ష్మణస్వామి రీజియన్ చైర్మన్ ఓలేటి కృష్ణకుమార్, రీజియన్ సెక్రెటరీ చిన్ని చంద్రమోహన్, జూన్ చైర్మన్ బాబురావు, డిస్టిక్



ఆఫీసర్ పసుమర్త్ శ్రీహరి, ఆఫీసర్ కొల్లూరు రామకృష్ణ, సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ పాలడుగుల సురేంద్ర వేలూరుపాడు క్లబ్ ప్రెసిడెంట్ మోహన్ రావు, సెక్రటరీ దుర్గాప్రసాద్ ట్రెజరర్ మనోహర్ మరియు వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## గ్యాస్ కొరతలోనూ ఆగని అన్నదానం... ప్రత్యామ్నాయ పొయ్యిలతో ప్రసాదం తయారీ



ద్వారకాతిరుమల,మార్చి13( ప్రభాతవార్త) :ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో గ్యాస్ కొరత ఏర్పడినప్పటికీ భక్తులకు అందించే అన్నదాన ప్రసాదాన్ని ఆలయ అధికారులు ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగిస్తున్నారు. గ్యాస్ సరఫరాలో తాత్కాలిక సమస్యలు తలెత్తడంతో ఆలయ వంటశాలలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి సాంప్రదాయ కట్టే పొయ్యిలను వినియోగంలోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో భద్రాజి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, “స్వామివారి నిత్య అన్నదానం, ఉచిత ప్రసాదం, నివేదన తదితర కార్యక్రమాల కోసం ప్రతిరోజూ సుమారు 20 నుంచి 25 గ్యాస్ సిలిండర్లు వినియోగంలో ఉంటాయని తెలిపారు. ప్రస్తుతం గ్యాస్ కొరత పరిస్థితి ఉన్నప్పటికీ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో కట్టే పొయ్యిలను వినియోగంలోకి తీసుకొచ్చామని చెప్పారు, అన్నదానం కార్యక్రమం నిరంతరంగా కొనసాగేందుకు ఆలయ సిబ్బంది ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నారని, భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని” ఈవో భద్రాజి తెలిపారు. గ్యాస్ కొరత ఉన్నప్పటికీ భక్తులకు అన్నదాన ప్రసాదం ఆగకుండా అందించడం పట్ల భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## నూజివీడు పి .ఎ. సి .ఎస్ అధ్యక్షునిగా పసుపులేటి జగన్



నూజివీడు, మార్చి 13 ప్రభాతవార్త : నూజివీడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం యొక్క పాలకవర్గ ప్రమాణస్వీకారం శుక్రవారం ఆ సంఘ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. అధ్యక్షులుగా ఎన్నికైన పసుపులేటి జగన్మోహన్రావు, డైరెక్టర్లు గా మెతుకుమిల్లి నాగరాజు, చిన్నం ప్రసాదు సీఈఓ నీలం నాగేశ్వరరావు ప్రమాణ స్వీకార మహోత్సవం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ, తెలుగుదేశం నాయకులు కొత్త రావిచర్ల సర్పంచ్ కాపా శ్రీనివాసరావు , పట్టణ అధ్యక్షులు మలిశెట్టి జగదీష్ , కార్యదర్శి పల్లె నాగరాజు, జనసేన నాయకులు బర్మా ఫణి బాబు, మాజీ అధ్యక్షులు బొబ్బిలి సాయిబాబా గారు, మండా శ్రీనివాస్ గారు, గొల్లు దుర్గాదేవి, కొంపెల్ల కృష్ణకుమారి , కొమ్మన విజయ ,కోటగిరి శ్రీనివాసరావు , కె. విజయ్ , లాయర్ కుమార్ , సొసైటీ అధ్యక్షులు గోగినేని రాంబాబు గారు ,బావిశెట్టి వీరయ్య , ఎలమంచిలి నాగేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొని దుశ్శాలువతో పాలకవర్గ సభ్యులను ఘనంగా సత్కరించారు. నూజివీడు బ్రాంచ్ పరిధిలో సంఘ కార్యదర్శిలు ఉద్యోగులు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చేనేత కుటుంబాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెస్ ఐడిసి చైర్మన్ శ్రీనివాస్

### విశేషంగా జనసేన సభ్యత్వాలు



నరసాపురం మార్చి 13 ప్రభాతవార్త : నరసాపురం పట్టణంలోని 25వ వార్డులో నిర్వహించిన జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ నరసాపురం పార్లమెంట్ క్రియాశీలక సభ్యత్వ నమోదు సమన్వయకర్త మరియు రాష్ట్ర ఎం ఎస్ ఐ డి సి చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాస్ తో కలిసి క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. అనంతరం చేనేత కుటుంబ సభ్యులతో ముఖాముఖి సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకుని చర్చించారు. ఈ సందర్భంగా పలువురు జనసేన సభ్యత్వాలను స్వీకరించారు జనసేన నాయకులు పాల్గొన్నారు.

## వర్చువల్ గా కూడా కేసులు రాజీ చేసుకోవచ్చు

### న్యాయమూర్తి వాసంతి



నరసాపురం ప్రభాతవార్త : నర్సాపురంలోని అన్ని కోర్ట్ లలో ఈ సంవత్సరంలో మొదటిగా జరగనున్న జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకుని సత్వర , సమ న్యాయం పొందవలసినదిగాను, అందుకు న్యాయవాదులు, పోలీస్ అధికారులు సహకరించవలసినదిగా నర్సాపురం మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్ మరియు 10వ అధనపు జిల్లా న్యాయమూర్తి ఎ . వాసంతి శుక్రవారం పత్రికలకు తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడదగిన అన్ని క్రిమినల్ కేసులు, ఎక్సైజ్ కేసులు, మోటార్ వాహన ప్రమాద భీమా కు సంభంధించిన కేసులు, సివిల్ తగాదాలు, కుటుంబ తగాదాలు ఉభయ కక్షిదారులను సమన్వయ పరిచి రాజీ చేయబడునని మరియు బ్యాంక్, బి.ఎస్.ఎన్.ఎల్ కు సంభంధించిన ప్రీ లిటిగేషన్ కేసులను రాజీ చేసుకోవచ్చునని తెలిపారు. వర్చ్యువల్ గా కూడా కేసులను రాజీ చేసుకొనే వెసులుబాటు ఈ జాతీయ లోక్ అదాలత్ ద్వారా ఉందన్నారు. కక్షిదారులు పంతాలకు పోకుండా సమస్యను రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకోవచ్చునని పత్రికలకు తెలిపారు.

## మండవల్లిలో సీసీ రోడ్ల పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే



మండవల్లి,మార్చి 13(ప్రభాతవార్త) : మండలంలోని భైరవపట్నం, మండవల్లి, పెరికేగూడెం, లింగాల, కానుకొల్లు గ్రామాలలో నరేగా నిధులుతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ కూటమినాయకులుతో కలిసి భూమిపూజ చేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి సర్కార్ ఆంధ్రను అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తుందని హర్షం వ్యక్తం చేసారు. ఏ శాఖకు సంబంధించిన నిధులు ఆ శాఖకు అందుతున్నాయి కాబట్టే అభివృద్ధిలో ఎక్కడా రాజి పడటం లేదని తెలిపారు. ఒక పక్క సంక్షేమం మరో పక్క అభివృద్ధి తో అద్భుతమైన పాలన అందించటం ఒక్క కూటమికే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకార కుటుంబాలకు ఆర్థిక సాయం



నరసాపురం మార్చి 13 ప్రభాత వార్త : నరసాపురం జనసేన పార్టీ కార్యాలయంలో ప్రమాదవశాత్తు మరణించిన మత్స్యకారుల కుటుంబాలకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ.10 లక్షల ఆర్థిక సహాయంలో భాగంగా మొదటి విడతగా రూ.5 లక్షల విలువ గల చెక్కులను ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ బాధిత కుటుంబాలకు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పి, కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ వారికి అండగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ ఐ డి సి చైర్మన్ చల్లపల్లి శ్రీనివాస్, టిడిపి ఇంచార్జ్ పొత్తూరి రామరాజు మరియు జిల్లా మత్స్యకార సంఘాల అధ్యక్షులు మైల వసంతరావు, జనసేన టిడిపి బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవం

ద్వారకాతిరుమల, మార్చి12 ( ప్రభాతవార్త): ఏలూరు జిల్లా ద్వారకాతిరుమలలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరణ చేసి, కేక్ కట్ చేసి పార్టీ స్థాపన దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి పెద్దిరెడ్డి జ్యోతి శ్రీనివాస్ పాల్గొని పార్టీ అభివృద్ధి, భవిష్యత్ లక్ష్యాలపై మాట్లాడారు. మండల యువజన విభాగ అధ్యక్షుడు నాగేశ్వరరావు, టౌన్ ప్రెసిడెంట్ బాబు తదితరులు కూడా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొల్లి సుబ్బారావు, చిలుకూరు నాగ



సుబ్రహ్మణ్యం, మొలకల పానకాలు, దూలపల్లి ప్రసాదు, బొండదం సాత్విక రావు, చిలుకూరు చంద్రశేఖర్, ఒక్కటి వెంకట్రావు తదితర నాయకులతో పాటు స్థానిక ప్రజలు, ఆటో యూనియన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళల మానసిక ఆరోగ్యంపై అవగాహన సమావేశం

పెనుమంట్ర, మార్చి 13, (ప్రభాతవార్త) : పెనుమంట్ర ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో మహిళల మానసిక ఆరోగ్యం, గృహహింస నిరోధక చట్టం, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నిరోధక చట్టంపై అవగాహన కార్యక్రమం సిడిపివో ఏ కృష్ణకుమారి శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుటుంబంలోని ప్రతి మహిళ శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యంపైనా శ్రద్ధ వహించాలని సూచించారు. మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, సమాజం ఆరోగ్యంగా ఉంటాయని తెలిపారు. వన్ స్టాప్ సెంటర్ ద్వారా మహిళలకు వైద్య సేవలు, సైకో సోషల్ కౌన్సిలింగ్, న్యాయపరమైన సలహాలు, పోలీస్ సహాయం, తాత్కాలిక వసతి వంటి ఐదు రకాల సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. గృహహింసకు గురైన మహిళలకు అండగా అనేక చట్టాలు ఉన్నాయని, వాటిని ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో



సెంట్రల్ అడ్మినిస్ట్రేటర్ సి. హెచ్ ధనలక్ష్మి, సైకో సోషల్ కౌన్సిలర్ ఎం. సూర్యప్రభ, సూపర్వైజర్లు వి.ఎం.ఎం. రూతుకుమారి, టీ. పోసమ్మ, డి.వి.ఎస్.ఆర్.ఎస్. కుమారి, అంగన్వాడీ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## పెనుమంట్ర ఎంపీడీవో గా సి.హెచ్.కె వెంకటరెడ్డి నియామకం

పెనుమంట్ర, మార్చి 13, (ప్రభాతవార్త) : పెనుమంట్ర మండల పరిషత్ అభివృద్ధి అధికారి(పూర్తి అదనపు బాధ్యతలు)గా పెనుమంట్ర మండల పరిషత్ డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి అధికారి అయిన సి. హెచ్.కె వెంకటరెడ్డి అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఈ బాధ్యతలు మండల పరిషత్ అభివృద్ధి అధికారి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పంచాయతీరాజ్ ఎన్ ఎన్ వి ఎల్ జే కృష్ణమూర్తి నుండి స్వీకరించారు.



## ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ ఆర్థిక సహాయం

వేలేరుపాడు, మార్చి 13 ( ప్రభాత వార్త ) : వేలేరుపాడు మండలం చాగరపల్లి గ్రామానికి చెందిన మిరియాల రమణ వైఫ్‌ఆఫ్ రాము వారికి డెంగ్యూ ఎక్కువై నరాల సంబంధిత వ్యాధితో ఆశ్రం హాస్పిటల్ ఏలూరు నందు చికిత్స పొందుతున్న వారికి వేలేరుపాడు మండల ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో 14వేల 5వందల రూపాయలను ఆర్థిక సహాయం చేశారు. బాధితురాలికి ప్రతి వారానికి ఒక ఇంజెక్షన్ ఖర్చు 60వేల రూపాయలు అవుతుందనీ కుటుంబ సభ్యులు వాపోయారు. ఇంకా సహాయం చేసే దాతలు కోసం ఎదురుచూస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షులు పాయం రమేష్, ప్రధాన



కార్యదర్శి కారం నాగేశ్వరరావు, నాయకులు వీరబాబు, రమాదేవి, వెంకటమ్మ, సుందర్, రాముడు,రాంబాబు, మధు, బలరాం, సీతారామయ్య, పెంటయ్య,ప్రమీల, సత్యవతి,రామూర్తి, విశాల్, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## 216 నేషనల్ హైవే ల్యాండ్ ఎంక్వయిరీ చేసిన ఆర్డిఓ దాసిరాజు

మొగల్తూరు మార్చి 13 (ప్రభాతవార్త) పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం కొత్తట గ్రామపంచాయతీ పరిధి రంగా బొమ్మ సెంటర్ సమీపంలో ఉన్న దాసరి నాగేశ్వరరావు స్థలము 216 నేషనల్ హైవేలో వెళ్లిన స్థలానికి డబ్బులు ఎకౌంట్లో జమ కావకపోవడంతో సోమవారం జరిగే పిజిఆర్ఎస్ లో నాగేశ్వరరావు ఆర్డి వో దాసిరాజుకు వినతి పత్రం అందించారు, ఈ సందర్భంగా ఆర్డీవో శుక్రవారం కొత్త ట గ్రామంలో దాసరి నాగేశ్వరరావు స్థలమును పరిశీలించి మీ భూమికి సంబంధించిన డబ్బులు వచ్చేలా చూస్తానని ఆయన హామీ ఇచ్చారు, వారితో పాటుగా మండల తాసిల్దార్ కే రాజు కిషోర్ పంచాయతీ విఆర్ఓ సామ్యూల్ రాజు హౌసింగ్ డిపార్ట్మెంట్



నేషనల్ హైవే అధికారులు ఉన్నారు

## సైబర్ సెక్యూరిటీపై అవగాహన సదస్సు

నరసాపురం రూరల్.. ప్రభాత వార్త : నరసాపురం మండలం సీతారామపురం లోని స్థానిక స్వర్ణాంధ్ర కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలోని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డ మెషిన్ లెర్నింగ్ (ఋ×డమీ) విభాగం ఆధ్వర్యంలో సైబర్ సెక్యూరిటీపై విద్యార్థుల కోసం ప్రత్యేక ఇంటరాక్షన్ సెషన్ శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి ప్రొఫెసర్ పమిడి శ్రీనివాసరావు ముఖ్య వక్తగా పాల్గొని విద్యార్థులకు సైబర్ భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత డిజిటల్ యుగంలో సైబర్ సెక్యూరిటీ ఎంతో ముఖ్యమైందని తెలిపారు. ఇంటర్నెట్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో హ్యాకింగ్, ఫిషింగ్, డేటా చోరీ వంటి సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయని చెప్పారు. వ్యక్తిగత సమాచారం, పాస్‌వర్డ్లు మరియు ఆన్‌లైన్ ఖాతాలను సురక్షితంగా ఉంచుకోవడానికి విద్యార్థులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే బలమైన పాస్‌వర్డ్ల వినియోగం, రెండు దశల ధృవీకరణ అనుమానాస్పద లింకులు మరియు ఇమెయిల్స్‌ను ఓపెన్ చేయకుండా ఉండటం వంటి భద్రతా పద్ధతులను పాటించడం చాలా అవసరమని వివరించారు. సైబర్ దాడుల నుండి రక్షణ పొందడానికి అవగాహన మరియు సాంకేతిక పరిజ్ఞానం రెండూ




అవసరమని ఆయన అన్నారు. ఈ ఇంటరాక్షన్ సెషన్‌లో విద్యార్థులు సైబర్ సెక్యూరిటీకి సంబంధించిన అనేక ప్రశ్నలు అడిగి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు సైబర్ భద్రతపై అవగాహన పెంపొందించడంలో ఎంతో ఉపయోగకరంగా నిలిచింది. ఈ కార్యక్రమం లో కళాశాల చైర్మన్ కె. వి. సత్యనారాయణ, ట్రెజరర్ కె. వేంకటేశ్వరస్వామి, డైరెక్టర్ అడ్డాల శ్రీహరి మరియు కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. సురేష్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డా. ఎ. గోపిచంద్, ఏఐ అండ్ ఎమ్ ఎల్ విభాగాధిపతి డా. బొమ్మ రామ కృష్ణ మరియు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ కార్యక్రమం

మొగల్తూరు మార్చి 13 (ప్రభాతవార్త) పశ్చిమ గోదావరి జిల్లా మొగల్తూరు మండలం మొగల్తూరు గ్రామపంచాయతీ పరిధి ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు శుక్రవారం అన్నదాత సుఖీభవ మూడో విడత కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ మరియు శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని, ముందుగా ప్రభుత్వం11965 మంది రైతులకు కేటాయించిన, రూ 6,78 కోట్ల రూపాయల చెక్కును విడుదల చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని రైతు అభివృద్ధి చెందితే నే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని రైతులకు ఆర్థికంగా తోడ్పడటానికి కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ వంటి కార్యక్రమాలు అమలు చేస్తుందని ప్రజలకు ఎప్పుడు ప్రభుత్వం అందుబాటులో ఉంటుందని ప్రజా శ్రేయస్సు కోసం పనిచేస్తుందని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో టిడిపి నరసాపురం నియోజకవర్గం ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు మొగల్తూరు



మండలం అధ్యక్షులు గుబ్బల నాగరాజు టౌన్ అధ్యక్షులు బొల్లా చంటి పశ్చిమగోదావరి జిల్లా డెల్టా ప్రాజెక్ట్ వైస్ చైర్మన్ గుబ్బల మారాజు అడ్డాల సూరిబాబు తదితర నాయకులు ప్రజాప్రతినిధులు స్థానికులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ఘనంగా కవయిత్రి మొల్ల జయంతి వేడుకలు



పెనుమంట్ర, మార్చి 13, (ప్రభాతవార్త) : మండలంలోని పొలమూరు గ్రామంలో భారతీయ జనతా పార్టీ పశ్చిమగోదావరి జిల్లా ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో తొలి తెలుగు కవయిత్రి మొల్ల జయంతి వేడుకలు శుక్రవారం ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు గున్నేపల్లి పుల్లాజీ అధ్యక్షతన ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఆమె రచించిన మొల్ల రామాయణం తెలుగు సాహిత్యంలో చిరస్మరణీయమైన గ్రంథమని, సాధారణ ప్రజలకు సులభంగా అర్థమయ్యే విధంగా రామాయణాన్ని రచించి తెలుగు సాహిత్యానికి ఆమె చేసిన సేవలు అమూల్యమైనవని వక్తలు కొనియాడారు. మొల్లమాంబ వంటి మహనీయుల జీవితాలు యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి, మోడిపల్లి నాగు, యర్రంశెట్టి పద్మారావు హాజరై మాట్లాడుతూ మొల్లమాంబ తెలుగు భాషకు, సాహిత్యానికి చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గోపి సుందరరావు, జానకిరామ్, కరుణాకర్ వడయార్, గోపరాజు మారుతి కృష్ణ, తుపాకుల గోవిందాచార్యులు, పేరూరి గోపాలకృష్ణ, ఉరిటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫిజిక్స్ పరీక్షలకు 116 మంది హాజరు

అత్తిలి,మార్చి 13(ప్రభాత వార్త ) అత్తిలి ఎస్వీఎస్ఎస్ కళాశాలలో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం ఫిజిక్స్ పరీక్షకు 77 మంది హాజరు కావాల్సి ఉండగా 71మంది హాజరైనట్లు పరీక్షల చీఫ్ సూపర్నెంట్ డి .శ్రీనివాసన్,డిపార్ట్మెంట్ ఆఫీసర్ వై శ్రీనివాసరావు తెలిపారు. ఎటువంటి మాల్ ప్రాక్టీస్ జరగలేదని తెలిపారు. కళాశాలలో 4 కళాశాలలకు చెందిన విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు.

## పదో తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ కిట్ల పంపిణీ



కామవరపుకోట,మార్చి 13(ప్రభాత వార్త): పదో తరగతి పబ్లిక్ పరీక్షలు రాయబోతున్న విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు హాజరు కావాలని తడికలపూడి డా.బిఆర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు తెనాలి సురేష్ బాబు ఆకాంక్షించారు..శుక్రవారం తడికలపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆయన ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ పార్టీ అధ్యక్షుడు బొంతు.వెంకటేశ్వరావు, తూతా.లక్ష్మణరావు, మెరుగు.సుందరరావులతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సరేశ్వర రావు పాల్గొన్నారు.విద్యార్థులు పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.

## తడి లేకుండా చేయడమే డ్రై డే లక్ష్యం



అత్తిలి/ గణపవరం,మార్చి 13 (ప్రభాతవార్త)గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 1 వ సచివాలయము ఎస్ సి ఏరియా లో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జె. విల్సన్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. తడిగా ఉన్న ప్రాంతాన్ని పొడి చేయడమే డ్రై డే ముఖ్య ఉద్దేశ్యం అని చెప్పారు. మలేరియా జ్వరం పై అవగాహన కల్పించారు. ఇండ్లు పరిసరాలలో దోమలు లేకుండా ప్రతి ఒక్కరు రక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. దోమల నివారణతో మలేరియా,డెంగు ,చికెను గునియా. వ్యాధులు అరికట్ట వచ్చన్నారు.ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత ను పాటించడంతో పాటు క్లోరినేషన్ చేసిన నీటిని త్రాగాలన్నారు.ఆకుపచ్చని ఆకుకూరలు తీసుకోవటం వల్ల కొన్ని వ్యాధులు రాకుండా ఉంటాయని తెలియ జేశారు. కార్యక్రమంలో కే.మార్యమ్మ, నంబూరి నాగవేణి , ఎం ఎస్ . యోహాన్ ,ఆశా కార్యకర్తలు టి.జ్యోతి జె.జయ కుమారి . అంగన్వాడీ కార్యకర్త పాల్గొన్నారు.

## దువ్వ లో అన్న సమారాధన

తణుకు ,మార్చి 13( ప్రభాత వార్త) తణుకు మండలం దువ్వ గ్రామంలో వేంచేసి ఉన్న దానమ్మ తల్లి అమ్మవారి ఆలయ పునర్నిర్మాణం సందర్భంగా దువ్వ దానమ్మ తల్లి గుడి వద్ద ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పదివేలమంది భక్తులు విచ్చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

### విద్యుత్ వినియోగదారులు కు విజ్ఞప్తి,

నరసాపురం రూరల్ ప్రభాత వార్త :, నరసాపురం సబ్ స్టేషన్ లో గల 11 కేవీ వాటర్ వర్క్స్ ఫీడర్ పై చెట్టు కమ్మలు తొలగించుట కొరకు సరఫరా నిలిపి వేయబడును . ఈ ఫీడర్ పై ఉన్న గ్రామాలు లక్ష్మణేశ్వరం సారవ రాజుల లంక గ్రామాలకు శనివారం ఉదయం 08.00 గంటల నుండి 12.00 గంటల వరకు విద్యుత్ నకు అంతరాయము ఏర్పడును . విద్యుత్ వినియోగదారులు సహకరించ వలసిందిగా నరసాపురం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె మధుకుమార్ పత్రికా ప్రకటనలో తెలిపారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం

మొగల్తూరు మార్చి 13(ప్రభాతవార్త) పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం శుక్రవారం మొగల్తూరు పంచాయతీ రామాలయం కొప్పర్రు వరకు స్థానిక ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ చొరవ తో అభివృద్ధి చేస్తున్న ఈ రహదారి పొడవు ఎనిమిది కిలోమీటర్లు 7 కిలోమీటర్లు తారు రోడ్డు నిర్మించారు మిగతా ఒక కిలోమీటర్ రామాలయం వద్ద నుంచి 216 వరకు 344 మీటర్లు కోట మెయిన్ రోడ్ టర్నింగ్ వద్ద మిగతాది సిసి రోడ్ విభాగంలో అభివృద్ధి చేస్తున్నట్లు ఈ రహదారి 14 అడుగుల వెడల్పు తో ఒక అడుగు ఎత్తు లో నిర్మిస్తున్నట్లు అభివృద్ధి నిర్మాణం నేపథ్యంలో ఈ రహదారి గుండా సాగే రాకపోకలు తాత్కాలికంగా 15 రోజులు మూసి వేస్తున్నట్లు ఈఈ సూర్య కుమార్ తెలిపారు.






విజయవాడలో కమిషనర్ ఆఫీసులో ఫిషరీస్ అడిషనల్ డైరెక్టర్ చంద్ర శేఖర రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్రంలో మత్స్యకారులు సమస్యలు వారి దృష్టికి తీసుకుని వెళ్లి వాటిని అమలు పరిచేందుకు కృషి చేయాలనీ తెలిపిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు. శుక్రవారం ఆయన కమిషనర్ను కలిసి వినతిపత్రం ఇచ్చారు ప్రభాతవార్త నరసాపురం

## పెదమైన వాని లంకలో 15న ఉచిత వైద్య శిబిరం

### అన్ని విభాగాల వైద్యులు రాక

నరసాపురం రూరల్ ప్రభాతవార్త : మండలంలోని పెదమైన వాళ్ళంక గ్రామంలో జనరల్ చెకప్ ఈసీజీ 2d ఎకో కంటి పరీక్షలు దంత పరీక్షలు ఉచితంగా చూడడానికి మందులు ఇవ్వడానికి ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆదివారం నిర్వహిస్తున్నారు. మారమ్మ మహాలక్ష్మమ్మ జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రాంగణంలో ఈ శిబిరం జరుగుతుంది. మెగా రక్తదాన శిబిరం కూడా నిర్వహిస్తారు.

## మంచిలిలో అమ్మవారి జాతర

అత్తిలి, మార్చి 13( ప్రభాత వార్త ):మంచిలి రైల్వే గేటు వద్ద గల పెద్దింట్లమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు సందర్భంగా అమ్మవారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 5 వేలకు పైగా భక్తులు విచ్చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గుడి కమిటీ వారు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పదిలో ఉత్తీర్ణత శాతం పెరగాలి

### - విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ చేసిన అధ్యక్షులు అశోక్

వేలేరుపాడు, మార్చి 13 ( ప్రభాత వార్త ) : జడ్పీహెచ్ఎస్ హై స్కూల్ మరియు గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు శుక్రవారం వేలేరుపాడు మండల తెదెపా అధ్యక్షులు అమరవరపు అశోక్ ఆధ్వర్యంలో ప్యాడ్లు,పెన్నులు,స్కేలు పంపిణీ చేశారు .టిడిపి మండల అధ్యక్షులు అమరవరపు అశోక్ మాట్లాడుతూ విద్యార్థులందరూ ధైర్యంగా పరీక్షలు రాయాలని, ప్రైవేటు పాఠశాలకు దీటుగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అనేక మార్పులు తీసుకొని వచ్చారని గతం కంటే ఈ యేడు ఉత్తీర్ణత శాతం బాగా పెరగాలని పాఠశాలకు తల్లిదండ్రులకు మండలానికి మంచి పేరు తీసుకువచ్చే విధంగా అందరూ ఉత్తీర్ణత సాధించాలని అన్నారు . ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బెతి శ్రీను, శాఖమూరి



సంజీవులు, కరటూరి రాధాకృష్ణ, కొమ్మన వెంకటేశ్వరరావు, కురుమేళ్ళ సుధాకర్, బడిగంటల వెంకటేశ్వరరావు, కోటిపల్లి ముత్యాలరావు, కుకునూరు సత్తిబాబు రాంబాబు, అనిల్ పోసి సలీం సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి

### పొత్తూరు రామరాజు

నరసాపురం ప్రభాతవార్త: నరసాపురం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వాటికి తక్షణ పరిష్కారం చూపాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నరసాపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పొత్తూరు రామరాజు పాల్గొని ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను శ్రద్ధగా విన్నారు. గ్రామాలు మరియు పట్టణాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై వినతిపత్రాలు స్వీకరించి, వాటిని వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం చూపేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు సేవ చేయడం, వారి సమస్యలకు అండగా నిలవడం తెలుగుదేశం పార్టీ యొక్క ప్రధాన లక్ష్యం అని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ, నరసాపురం నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని ఆయన స్పష్టం చేశారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, ప్రజల ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగుతామని, ప్రజల కోసం ఎల్లప్పుడూ పోరాడే పార్టీ తెలుగుదేశం పార్టీనే అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లు పెద్దరాజు రాష్ట్ర మత్స్యకార



కార్పొరేషన్ చైర్మన్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్ రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సాధికార కమిటి కన్వీనర్ సంకు భాస్కర్ నాయుడు వాతా ఉమామహేశ్వర రావు నరసాపురం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అందే రామకృష్ణ ప్రధాన కార్యదర్శి, నాగిడి రాంబాబు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు తిరుమని శశి దేవి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు పెంద్ర శ్రీనివాసు జిల్లా బీసీ సెల్ నాయకులు జట్ల నాగేశ్వరావు, పడవల సత్యనారాయణ, చీకట్ల కనకదుర్గ, బుర్ర సిన్నాయమ్మ, అలివేలు మంగతాయారు, తిరుమణి హేమంత్ టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు దొంగ మురళి నరసాపురం మండల తెలుగు యువత అధ్యక్షులు, నాగ్ర నరేష్ కుమార్ , వెన్న బాబురావు బొమ్మిడి అర్జున్ రావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## విలువలతో కూడిన కవిత్వన్ని అందించిన మొల్ల జె.సి.రాహుల్ కుమార్ రెడ్డి

భీమవరం మార్చి 13, ప్రభాతవార్త :విలువలతో కూడిన కవిత్వాన్ని సమాజానికి అందించడంలో కవయిత్రి మొల్లకు ప్రత్యేక స్థానం ఉందని జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. కవయిత్రి మొల్ల జయంతి సందర్భంగా శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని వశిష్ట సమావేశ మందిరంలో కవయిత్రి మొల్ల చిత్రపటానికి జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి, పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామాయణాన్ని వివిధ భాషల్లో ఎందరో రచించారని, వాల్మీకి మహర్షి రచించిన రామాయణాన్ని మొల్లమాంబ తనదైన శైలిలో సామాన్యులకు సైతం అర్థమయ్యే రీతిలో తెలుగు భాషలో రచించడం గర్వించదగ్గ విషయమన్నారు. తెలుగు సాహిత్య చరిత్రలో కవయిత్రి మొల్లకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఆమె రచించిన మొల్ల రామాయణం సాహిత్య అభిమానులకు ఎంతో ప్రేరణనిస్తోందని పేర్కొన్నారు. సాధారణ ప్రజలు సులభంగా అర్థం చేసుకునే భాషలో ఆమె రచనలు ఉండటం గొప్ప విశేషమని తెలిపారు. ప్రస్తుత తరం యువత మొల్ల వంటి మహానుభావుల సాహిత్యాన్ని తెలుసుకుని, వారి



విలువలను ఆచరణలో పెట్టాలని సూచించారు. మహిళలు విద్యా, సాంస్కృతిక రంగాల్లో మరింత ముందుకు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి ఎ.వి సూరిబాబు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఎన్.వి.అరుణకుమారి, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎన్.వెంకటేశ్వరరావు, వసతి గృహాల సంక్షేమ అధికారులు రవీంద్రబాబు, కళ్యాణి, భూలక్ష్మి, వినీల, శ్రీనివాస్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి.

ఆగిరిపల్లి మార్చి 13 ప్రభాతవార్త నూజివీడు డిఎస్పి ప్రసాద్ ఆదేశాల పై నూజివీడు రూరల్ సిఐ కె రామకృష్ణ ఆధ్వర్యంలో స్థానిక ఎస్సైఎస్ఐ శుభ శేఖర్ తమ సిబ్బందితో కలిసి శుక్రవారం సాయంత్రం మండలపరిధి లోనినెక్కలం క్రాస్ రోడ్డు లో విస్తృతమైన విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు పలు ముఖ్యమైన సూచనలు చేశారు. రోడ్డు భద్రతకు ప్రాధాన్యత ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాపాయం నుండి రక్షణ పొందవచ్చుని,వాహన దారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పకుండా పాటించాలని, అతివేగంగా వాహనాలు నడపరాదని హితవు పలికారు. వేగం వద్దు ప్రాణం ముద్దు అనే నినాదాన్ని గుర్తుంచుకోవాలని ఆయన కోరారు.ప్రమాదం జరిగిన తర్వాత బాధపడే కంటే ముందు జాగ్రత్తలు తీసుకోవడం ఎంతో మేలని ఆయన అన్నారు.మైనర్ల కు వాహనాలు ఇవ్వడం వల్ల కలిగే నష్టాలను వారికి వివరించారు. ఈ విజిబుల్ పోలీసింగ్ మరియు అవగాహన కార్యక్రమం ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడానికి మరియు నేరాలను నివారించడానికి దోహదం చేస్తుందని ఎస్ఐ శుభ శేఖర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ద్విచక్ర వాహనాలు నడిపే సమయాలలో మీ కుటుంబ సభ్యులు మీపై ఆధారపడి ఉన్నారని విషయాన్ని గుర్తుంచుకోవాలని సురక్షితమైనటువంటి ప్రయాణాన్ని చేసి సురక్షితముగా గమ్యస్థానాలకు చేరాలని ఎస్ఐ గ వాహనదారులకు తెలియ చేసినారు.